

ఘట్‌కేసర్‌లో అంబేద్కర్ విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మంద సంజీవ రెడ్డి, రమాదేవి తదితరులు



మల్కాగిజిరి: అల్వాల్ సర్కిల్ వెంకటాపురంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, తదితరులు



కాప్రా: ఈసీఐఎల్ చౌరస్తా అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ జయంతిలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, జే .ప్రభుదాస్ , మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, నాయకులు కార్మిక నేతలు, ఎస్సీ,ఎస్టీ నేతలు పాల్గొన్నారు .

# అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

- ఘనంగా రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు
- పూలమాల వేసిన నివాళులర్పించిన ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి ,మల్లారెడ్డి, దళిత,ప్రజా సంఘాలు,అభిమానులు,ప్రజలు

జోన్‌బృందం: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచానికే ఆదర్శనీయుడని ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా అల్వాల్ సర్కిల్ వెంకటాపురంలో, దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని కీసరలో, మల్లాపూర్,కాప్రా పరిధిలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు సూచించారు.



ఉప్పల్‌లో చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మల్కాజగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి.



మల్లాపూర్:ఓల్డ్ మల్లాపూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి



కీసర ప్రధాన చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, తదితరులు



మేడ్చల్ పట్టణంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ,



జవహర్‌నగర్: అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మేయర్ మేలక కావ్య తదితరులు



చర్లపల్లి: జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఅంబేద్కర్‌కు నివాళి



పోచారం: అన్నోజిగూడలోని లక్ష్మీనర్సింహకాలనీలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన నాయకులు,అభిమానులు,ప్రజలు.



మేడ్చల్ కలెక్టరేట్: రాంపల్లిలో అంబేద్కర్ జయంతిలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, నాయకులు




మల్కాగిజిరి: అల్వాల్ సర్కిల్ వెంకటాపురంలో డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా దళిత రత్న అవార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి



నాచారంలోని రాఘవేంద్రనగర్‌లో నివాళులర్పించి కేక్‌కట్ చేస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



నేరేడ్‌మెట్: గౌతంనగర్‌లో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సునీత






మేడ్చల్ రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు.



జయనగర్‌లో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అల్వాల్ మున్సిపల్ మాజీ చైర్మన్ జీవగన్, జేజేనగర్ కార్యదర్శి జయరాం, వసంత్, తమిళ్ కన్నా, గోవర్ధన్, ఆర్టీసీ మోహన్ తదితరులు

## ఘనంగా బీరప్ప కామరాతి కల్యాణం



దమ్మాయిగూడలో బీరప్ప స్వామి వారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 14: దమ్మాయిగూడ పట్టణంలో బీరప్ప జాతర సందర్భంగా సోమవారం నిర్వహించిన బీరప్ప కామరాతి కల్యాణంలో ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు రాజేందర్, మల్లారెడ్డిలను శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ ఛైర్పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్, పార్టీ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరిగౌడ్, మాజీ మేయర్ కావ్య, నాయకులు ,మాజీకౌన్సిలర్స్, నాయకులు ఉన్నారు.



పీర్జాదిగూడ కార్పొరేషన్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మేయర్ వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి



శామీర్‌పేట మండల కార్యాలయాల వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దళితసేన నాయకులు.



చర్లపల్లి: పెద్ద చర్లపల్లి బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్, ఏప్రిల్ 14 : జాతీయ అగ్నిమాపక దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ వార్డు కార్యాలయం వద్ద తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ, సివిల్ డిఫెన్స్ అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ చంద్రశేఖర్, చర్లపల్లి, అధికారులు పాల్గొన్నారు.

శామీర్‌పేట: శామీర్‌పేట ఫైర్ స్టేషన్‌లో అగ్ని మాపక వారోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఫైర్ సర్వీస్ వీక్ పేరుతో అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20 వారకు వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు.వారోత్సవాల గోడ పత్రాన్ని శామీర్‌పేట సీఐ శ్రీనాథ్‌తో కలిసి ప్రారంభించారు.కార్యక్రమంలో సీఐ శ్రీనాథ్, ఎస్ఐ హారిక, మాజీ సర్పంచ్ కుమార్, వెంకటేశ్, సిబ్బంది పాల్గొన్నారు.



మేడ్చల్: మేడ్చల్ డిపోలో స్వీపర్లకు చీరలను అందజేస్తున్న మేనేజర్ సుధాకర్ పాల్గొన్న అసిస్టెంట్ మేనేజర్ రామారావు, నాయకులు కిషన్, భూమ్‌రెడ్డి, సిబ్బంది




కాప్రా: డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈసీఐఎల్‌ఎండీ అనురాగ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరైన సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి



చిలుకానగర్‌లో జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్.

## నాచారం రోడ్డులో పేరుకుపోయిన చెత్త

రామంతాపూర్,ఏప్రిల్ 14 : చిలుకానగర్ నుంచి నాచారం వెళ్లే దారిలో చెత్త పేరుకుపోయింది. దీంతో దుర్వాసన వెదజల్లుతుంది. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.



చిలుకానగర్ నుంచి నాచారం వెళ్లే రోడ్డులో పేరుకుపోయిన చెత్త



మల్లాపూర్: హెచ్‌బీకాలనీ డివిజన్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన కార్పొరేటర్ ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్ రెడ్డితదితరులు



మేడ్చల్ కలెక్టరేట్: నాగారంలో అంబేద్కర్ జయంతి వేడుకలలో మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, నాయకులు



ఘట్‌కేసర్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న రైల్వే ఉద్యోగులు

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పీర్జాదిగూడ ఏప్రిల్ 14: గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..... ఈనెల 12న ఉప్పల్ డిపో సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నది గమనించిన స్థానికులు చికిత్స కోసం 108 సహాయంతో గాంధీ దవాఖాన కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి 45 నుంచి 50 ఉంటుందని ఎవరైనా తెలిసిన వారు ఉంటే మేడిపల్లి పోవలసిన సంప్రదించాలని తెలిపారు.

## చలివేంద్రం ప్రారంభం

పోచారం,ఏప్రిల్14:పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో బోయపల్లి నర్సమ్మ,సత్తిరెడ్డిల జ్ఞాపకార్థం బీఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం రైతు సొసైటీ మాజీ డైరెక్టర్ బి.సత్తిరెడ్డి ప్రారంభించారు.కార్యక్రమంలో పోచారం మాజీ చైర్మన్ బి.కొండల్‌రెడ్డి,మాజీ కౌన్సిలర్ సాయిరెడ్డి,నాయకులు జితేందర్ నాయక్,కె.ఎం.రెడ్డి,సంతోష్ గౌడ్,కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.

మేడ్చల్ రూరల్: మండలంలోని రాజు బొల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని మెడిసిటీ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీటీసీ అంకిత రవి నాయక్ ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, మాజీ వార్డు సభ్యులు వెంకటేశ్‌గౌడ్,శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, గ్రామ అధ్యక్షుడు మహేశ్, నాయకులు పాల్గొన్నారు.

## కారు బోల్తా..ఇద్దరికి గాయాలు

పోచారం,ఏప్రిల్14: పోచారం మున్సిపాలిటీ వరంగల్ రహదారిపై అన్నోజిగూడ వద్ద సోమవారం రాత్రి ఓ కారు బోల్తా పడింది. వరంగల్ రహదారి అన్నోజిగూడ వద్ద ఘట్‌కేసర్ నుంచి నగరం వైపు వెళ్తున్న ఓ కారు అతివేగంగా వచ్చి డివైడర్‌ను ఢీకొట్టి ఉప్పల్ నుంచి ఘట్‌కేసర్‌కు వెళ్లే రోడ్డులో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఉప్పల్ నుంచి ఘట్‌కేసర్ వైపు వస్తున్న బైక్‌పై ఉన్న వ్యక్తికి,కారులో ఉన్న ఓ మహిళకు తీవ్ర గాయాలైనట్లు తెలిసింది. గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.